www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 31 జనవరి 2023
5
అన్నమయ్య

కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-రాయచోటి

రాయచోటిలోని ఐకె పాఠశాలలో వినయ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ చాపియన్‌షిప్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి వై.రాఘవరెడ్డి, ఐపిఎల్ క్రికెటర్ హరిశంకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ పట్టణ/గ్రామీణ ప్రాంతాలలో వుండే విద్యార్థుల కోసం టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామీణ క్రీడలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాల్సిన అవసరం చాలా ఉందని పేర్కొన్నారు. అంతరం ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించడం సహకరిస్తున్నటువంటి ఐకె పాఠశాల వారిని అభినందించారు. ఈ టోర్నమెంట్‌లో జిల్లా నుండి ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల నుండి దాదాపుగా 22 జట్లు పాల్గొన్నారని తెలిపారు. మంగళవారం బాలికలకు ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు భోజనం, వసతి ఏర్పాటు చేశామని ఆర్గనైజర్ వినయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఐపిఎల్ క్రికెట్ హరిశంకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్, ఐకె పాఠశాల కరస్పాండెంట్ ఈషాక్ అలీఖాన్, శ్రీనివాస రాజు, నరసింహారెడ్డి, వీరాంజనేయులు, రమేష్ బాబు, లలితమ్మ, క్రీడాకారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిల్లులపై గళం!

జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సచివాలయ, ఆర్‌బికె విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాల పనులకు ఎస్ఎస్ఆర్ రేట్లను పెంచాలనే డిమాండ్ పెల్లుబికింది. సోమవారం జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం ముగియడాన్ని పరిశీలిస్తే చర్చించిన తీరు అర్థమవుతోంది. ఉమ్మడి జిల్లా పరిధిలోని 10 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల్లో బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ మినహా మిగిలిన ప్రజాప్రతినిధులు గైర్హాజరు కావడంతో జిల్లా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల ప్రస్తావన మొక్కుబడిగానే సాగిందని చెప్పవచ్చు.

- పశునష్టపరిహారంపై నిలదీత
- సర్వరాయసాగర్ లీకేజీ పరిహారం చెల్లించండి
- పత్తి పరిహారం చెల్లింపులకు డిమాండ్
- ఆర్‌అండ్‌బి రోడ్ల మరమ్మతులపై నిరసన
- త్వరలో పెండింగ్ బిల్లుల చెల్లింపులు : జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి
- ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే హాజరు

మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి

సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా వ్యవసాయాధికాత ప్రాంతం. ఇటువంటి వ్యవసాయ రంగ స్థితి గతులపై ప్రధానంగా చర్చించాల్సి ఉంది. రబీ సాగుకు విత్తనాలు, ఎరు వులు, పురుగు మందులు లభ్యత, సరఫరా వంటి అంశాలపై ఆశించిన స్థాయిలో చర్చ సాగకపోవడం గమనార్హం. ఖాజీపేట, చక్రాయపేట, వివిఎన్‌పల్లి, వేంపల్లి జడ్‌పిటిసిలు మినహా మిగిలిన మండలాల్లో ఉల్లి, మామిడి, పత్తి, శనగ, మినుములు, పసుపు వంటి పంటలకు వాటిల్లిన నష్టాలను గురించి ఏకరువు పెట్టారు. జిల్లాలోని ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఉల్లి, పత్తి వంటి పంటలకు నష్టం వాటిల్లిందని, ఎనూ ్యమరేషన్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని కోరడం మినహా మిగిలిన అంశాలను విస్మరించడం గమనార్హం. జిల్లాలో పశువులకు గాలికుంటు వ్యాధి దగ్గర నుంచి ఎటువంటి టీకాలు, మందులు లేవని, చెన్నూరు, పెండ్లిమర్రి, చక్రాయపేట జడ్పీటీసిలు తమ మండలాల్లో 20 నుంచి 63 వరకు గొర్రెలు మృతి చెందడంపై ఆందోళన వ్యక్తం చేశారు. గొర్రెల కాపరులు లక్షలాది రూపాయలు నష్టపోయారని, వారికి తక్షణమే నష్ట పరిహారం అందేలా చూడాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. పశుసంవర్ధకశాఖ సంచాలకులు స్పందించి రెండేళ్లుగా పశు నష్టపరిహారానికి సంబంధించిన వ్యవహారం పెండింగ్‌లో ఉందని, ఇటీవల పరిష్కార మైందని, త్వరలోనే పరిహారం చెల్లింపులు చేస్తామని వివరించారు. జిల్లాలోని చక్రాయపేట, రాయచోటి, ఖాజీపేట మండల ప్రాంతాల్లో ఆర్‌అండ్‌బి రహదారులు అధ్వానంగా మారాయని, పలు రోడ్లలో కంకరను పరిచి వదిలే యడంతో వాహనాల్లో వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కోనాల్సి వస్తుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జడ్పీ చైర్మన్ ఆకేపాటి స్పందించి జిల్లాలోని సిపిడబ్ల్యు స్కీముల టెండర్లలో లెస్ పాడిన గుత్తేదారులకు కాంట్రా క్టులను అప్పగిస్తామని తీర్మానం చేశారు. ఖాజీపేట బైపాస్ రోడ్డు అధ్వానంగా గత సమావేశంలో సభ దృష్టికి తెచ్చినప్పటికీ ఆర్ అండ్‌బి ఎస్‌ఇ నిద్రావస్థలోనే ఉండడంపై ఆందోళనవ్యక్తం చేశారు. రాయచోటి-వేంపల్లి జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తిగా మందగి ంచాయని వేంపల్లి జడ్‌పిటిసి రవికు మార్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. చక్రా యపేట జడ్‌పిటిసి శివ ప్రసాద్‌రెడ్డి తమ మండల ప్రాంతం మీదుగా ఓవర్ లోడ్‌తో భారీ టిప్పర్లతో ఇసుకను తరలించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. తమ రోడ్ల దెబ్బతిం టున్నాయని చెప్పారు. దీనిపై కలెక్టర్లు విజయ రామరాజు, గిరీశ స్పందించి ఓవర్‌లోడ్ నియంత్ర ణకు చర్యలు తీసుకుంటామని హామీ నిచ్చారు. లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ సిడిపిఒ కార్యాల యాన్ని వేంపల్లిలో ఏర్పాటు చేస్తే ఉభయ తారకంగా ఉంటుందని డిమాండ్ చేశారు. ఆర్‌అండ్‌బి ఎస్‌ఇ స్పందించి పలుచోట్ల కల్వర్టుల నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని సచివాలయ, ఆర్‌బికె, విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులకు ఎస్ఎస్ఆర్ రేట్లను పెంచాలని డిమాండ్ చేశారు. గత సమావేశంలోనూ సభ దృష్టికి తీసుకొచ్చామని, ఇద్దరు మంత్రులు శిలాఫలకాల సాక్షిగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తే న్యాయం జరుగుతుందని వివిఎన్ పల్లి జడ్పీటిసి రఘు నాథరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతోపాటు మండల కేంద్రాల్లో గ్రావె ల్‌రోడ్లు కూడా వేయలేక పోతున్నామని, గ్రామాల్లో తిరగడానికి భయ పడాల్సి వస్తోందని తెలిపారు. దీనికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, డిప్యూటీ సిఎం ఆదిమూలం సురేష్, అంజాద్ బాషా స్పందించి గత టిడిపి సర్కారు నీరు-చెట్టు, క్యాస్‌కేడ్ల పేరుతో రూ.2,200 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లి పోయిందని, అందులో దొర్లిన పొరపాట్లపై విచారణ చేసి బిల్లుల చెల్లిం పులు చేస్తున్నందు వల్ల ఆలస్యమైందని వివరి ంచారు. దీనిపై వివిఎన్‌పల్లి జడ్పీటిసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడో నాలుగేళ్ల కిందట జరిగిన పనులకు లింకు పెట్టడం సరికాదని, తమ ప్రాం తాల్లో తిరగడానికి ఇబ్బం దులు పడుతున్నామని తీవ్ర స్వరంతో అడ్డు కోవడం గమనార్హం. దీనికి ఆయన స్పందించి ఎస్ఎస్ఆర్ రేట్ల పెంపు అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని, దీంతోపాటు సత్వరమే పెండింగ్ బిల్లుల చెల్లిం పులు చేస్తా మని హామీనిచ్చారు. ఏదేమైనప్పటికీ జిల్లా సమీక్షా సమావేశం, జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాలను ఒకేరోజు వరుసగా నిర్వహించడం విస్మ యాన్ని కలిగించింది. వరుస సమావేశాలను ఎంత త్వరగా పూర్తి చేస్తే అంత మంచిదనే ధోరణి కనిపించడం విస్మయాన్ని కలిగించిందనడంలో సందేహం లేదు.

'జగనన్న చేదోడు' చిరువ్యాపారులకు వరం : జెసి

ప్రజాశక్తి - రాయచోటి

జగనన్న చేదోడు పథకం మూడో ఏడాది కింద అన్నమయ్య జిల్లాలోని 12,551 మంది లబ్ధిదారుల ఖాతాల్లోకి రూ.12.55 కోట్లు జమ చేశామని జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. సోమవారం పల్నాడు జిల్లా, వినుకొండ నుంచి 'జగనన్న చేదోడు పథకం' మూడో ఏడాది కింద లబ్దిదారుల ఖాతాలోకి జమ చేసే బృహత్తర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి సందప్ప, వివిఎస్ డబ్ల్యుఎస్ ఎఒ మనోహర్‌రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా జెసి తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జగనన్న చేదోడు పథకం ద్వారా రజకులు, నాయీబ్రాహ్మణులు, టైలర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుంది అన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ఏటా రూ.10 వేలు చొప్పున అందజేస్తున్నారని చెప్పారు. లబ్దిదారులు తమ ఆదాయ వనరులను పెంచడానికి, ఇతర నిత్యావసరాల కొనుగోలు కోసం ఆర్థిక సహాయాన్ని ఉపయోగించుకోవాలి అన్నారు. ఇది వారి పెట్టుబడి అవసరాలను తీర్చడానికి కూడా సాయపడుతుందని చెప్పారు. అనంతరం జగనన్న చేదోడు పథకం సంబంధించిన మెగా చెక్కును జెసి చేతుల మీదగా టైలర్లు, రజకులు, నాయీ బ్రాహ్మణులు లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉన్నాడు వెంకటేశ్వర్లు జిల్లా వ్యవసాయ సలహా మండలి దున్నిపాడు రవిరాజు, ఎస్‌డబ్ల్యూఒ కృష్ణయ్య, అధికారులు, టైలర్లు, రజకులు, నాయీ బ్రాహ్మణులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కును పంపిణీ చేస్తున్న జెసి తమీమ్ అన్సారీయా

'ముదివేడు' నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న వ్య.కా.స. నాయకులు

కలెక్టరేట్ ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ముదివేడు బాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు నిర్వాసితులకు పరిహారం చెల్లించకుండా పనులు పూర్తి అవుతున్నా అధికారులు స్పందించడం లేదని విమర్శించారు. వ్యవసాయ భూములుచ ఇళ్లు కోల్పోయి ఆవులు, మేకలు, గొర్రెలు, మేపుకొంటూ జీవనం సాధించాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్ ముంపు గ్రామాల ప్రజలకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. భూమి లేని వ్యవసాయ కార్మికులు పూర్తిగా నిరాశ్రయులు అవుతున్నారని, వారిరీ పరిహారం చెల్లించాలని లేని పక్షంలో నిర్వాసితులను అందరినీ ఐక్యం చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.రామచంద్ర, కెవిపిఎస్ జిల్లా కో - కన్వీనర్ డి.సి.వెంకటయ్య సంఘీభావం తెలిపారు. అనంతరం డిఆర్ఒ సత్యనారాయణ ్ప వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నిర్వాసితులు మోహన్ రెడ్డి, చంద్రశేఖర్, శివయ్య, రెడ్డెప్ప పాల్గొన్నారు.

'జోడో యాత్రతో బిజెపిలో ప్రకంపనలు'

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల ఆశాకిరణం, కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర విజయవంతం కావడంతో బిజెపి పార్టీలో ప్రకంపనలు మొదల య్యాయని డిసిసి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీఖాన్ అన్నారు. సోమవారం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర విజయవంతమైన నేపథ్యంలో పట్టణ పరిధిలోని బండపల్లి వద్దనున్న వృద్ధాశ్రమంలో వంద మందికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సోమవారంతో కాశ్మీర్ నగరంలో ముగిసిందన్నారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్రను కొనసాగిస్తూ పేద ప్రజలు పడుతున్న కష్టాలను తెలుసు కుంటూ ప్రజలతో మమేకం అవుతూ ఉత్సాహంగా విజయవంతంగా పూర్తి చేశారన్నారు. కులాలకు, మతాలకు అతీతంగా భారత్ జూడో యాత్రలో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేశారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెక్రెటరీ యహియా బాషా, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు హాఫిజుల్లా, జిలాన్ బాష, షేక్ హబీబ్, అష్రఫ్ పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న మన్సూర్ అలీఖాన్

మాట్లాడుతున్న అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీలక్ష్మి

6న 'అంగన్వాడీ'ల కలెక్టరేట్ ముట్టడి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 6న రాష్ట్ర వ్యాతంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ లను ముట్టడిస్తున్నామని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) అన్నమయ్య జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.శ్రీలక్ష్మి, పి.రాజేశ్వరి పేర్కొన్నారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి.భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాతంగా ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటి నుంచి అంగన్వాడీ కేంద్రాల్లో ప్రవేశపెట్టబోయే ఫేస్ యాప్‌ను విరమించుకోవాలని పేర్కొన్నారు. ఒకటి నుండి అంగన్వాడీ సెంటర్ల లో ప్రవేశ పెట్టే ఫేస్ యాప్ ను విరమించుకోవాలని తెలిపారు. 2 జిబి మొబైల్స్ ఇచ్చి 8 జిబి పనులు చేయించుకోవడం సరైందని కాదని పేర్కొన్నారు. నెట్ సౌకర్యం కేంద్రాలలో ఉండదన్నారు. జాబ్ క్యాలెండర్ నిర్ణయించి, సంక్షేమ పతకాలు అమలు చేయాలన్నారు. సంపూర్ణ పోషణకు మెనూ ఛార్జీలు పెంచాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్‌కు అర్హత అన్న ఆయాలకు కచ్చితంగా పోస్ట్ ఇచ్చేవరకు ఇంటర్వ్యూలు జరగకుండా పోరాడుతామన్నారు. మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలకు మార్చాలని, సకాలాలంలో వేతనాలు పెండింగ్ జీతాలు బిల్లులు ఇవ్వాలని ఉద్ఘాటించారు. ధరలకనుగునంగా కనీసవేతనం రూ.26 వేలు , రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ సౌకర్యం రూ. 5లక్షలు పెంచాలని, పర్యవేక్షన పేరుతో వేధింపులు ఆపాలని తెలిపారు. సమావేశంలో జిల్లా కోశాధికారి పి. బంగారు పాప, అన్ని ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు నాగమణి ఖాజాబి, సిద్దమ్మ, వనజ, మధురవాణి, స్వరూపరాణి, గౌరీ, ఒబులమ్మ పాల్గొన్నారు.

'మ్యుటేషన్స్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి'

ప్రజాశక్తి-రాయచోటి

మ్యుటేషన్ దరఖాస్తుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి త్వరగా పరిష్కరించాలని ఆర్‌డిఒలు, తహశీల్దార్లను కలెక్టర్ గిరీష ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మ్యుటేషన్ పెండింగ్ దరఖాస్తులతో పాటు ఆయుష్మాన్ భారత్ ఇకెవైసి, గడప గడపకు మన ప్రభుత్వం పనుల పురోగతి తదితర అంశాలపై ఆర్‌డిఒలు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మ్యుటేషన్ దరఖాస్తుల మీద తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మ్యుటేషన్ కరెక్షన్‌కు సంబంధించి దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకూడదన్నారు. దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని ఆదేశించారు. మ్యుటేషన్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒలను ఆదేశించారు. అన్ని గ్రామాలలో ఫీల్డ్ పిఒఎల్ఆర్ ఖచ్చితంగా పూర్తి చేయాలన్నారు. 90 రోజుల్లో ఇంటి పట్టాలకు సంబంధించి ప్రాపర్ గా పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయాలన్నారు. సిటిజన్ ఔట్రీచ్ 33 శాతం చేశారని, వాలంటీర్ల ద్వారా చేయించాలని ఎంపిడిఒలను కలెక్టర్ ఆదేశించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు సర్వే 75 శాతం చేశారన్నారు. విద్యార్థులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ సంబంధించి సర్వే మీద ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సర్వే వంద శాతం పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని సచివాలయాల్లో సిబ్బంది విధిగా బయోమెట్రిక్ 100 శాతం తప్పకుండా వేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒలను ఆదేశించారు. జిజిఎంపిలో మంజూరైన పనుల బిల్లులను వెంటనే ఆన్‌లైన్‌లో చేయాలని ఎంపిడిఒలను ఆదేశించారు. జిజిఎంపి 9 బిల్స్ అప్లోడ్ చేయాల్సి ఉందన్నారు. 11 పనులు ఇంకా ప్రారంభం కావాల్సిందన్నారు. ఆయుష్మాన్ భారత్ కు పెండింగ్ ఉన్న లబ్దిదారుల ఇకెవైసి ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్ సంబంధించి రైస్ కార్డ్, హౌస్ సైట్ లపై ప్రత్యేక దృష్టి పెట్టి బియాండ్ ఎస్ఎల్ఎకి వెళ్లకుండా గడువులోగా పరిష్కరించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా, డిఆర్ఒ సత్యనారాయణ, ఆర్‌డిఒ రంగస్వామి, సిపిఒ కృష్ణానాయక్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి జయరాజ్, ఆయా మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

జగన్ దిగాలి బాబు రావాలి : ఆర్ఆర్

ప్రజాశక్తి - రాయచోటి

మన రాష్ట్రానికి పట్టిన ఖర్మ పోవాలంటే వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి దిగిపోవాలి.. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలి అని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటి పట్టణం 9,10 వార్డుల్లో మన రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండి రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజలు అధికారం కట్టబెడితే వారిపైనే బస్మాసురునిలా చేయి పెట్టారన్నారు. సిఎం అయిన తర్వాత తగ్గించిన ధరలు ఏమీ లేవన్నారు. నవరత్నాల పేరుతో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలిస్తూ మరో వైపు ప్రజలపై మోయరాని భారాలు వేస్తున్నాని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో అత్యధికంగా మైనార్టీ ముస్లిములున్నారని, ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పి పబ్బం గడుపుతున్న వైసిపి నాయకులకు వచ్చే ఎన్నికల్లో తగిన రీతీలో బుద్ధి చెబుతారని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి, రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, పట్టణ మైనార్టీ అధ్యక్షులు అతావుల్లా, పట్టణ మైనారిటీల యూత్ అధ్యక్షులు సాహుద్, మాజీ కౌన్సలర్ మహబూబ్ బాష, ఇలియాజ్, జగదీష్, శ్రీనివాసులు, సోనిరాజ్ కలిమ్, షేక్ ఖాదర్ వలి (శేషి), సత్యరెడ్డి, సర్పంచ్ జిలాన్‌బాష, అత్తర్ జావిద్, మహబూబ్‌బాష, పట్టణ ఉపాధ్యక్షులు రెహ్మాన్, జావిద్, ఖదీర్, హాజీ, శివారెడ్డి, రెడ్డిబాష, దుర్గ, ముబారక్ పాల్గొన్నారు.

యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

రాజంపేట అర్బన్ : యువత క్రీడల పట్ల ఆసక్తి చూపేలా తల్లిదండ్రులు ప్రోత్సహిం చాలని టిడిపి సీనియర్ నాయకులు చమర్తి జగన్మోహన్‌రాజు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఈ నెల 18వ తేదీ నుండి జరిగిన క్రికెట్ టోర్నమెంట్ సోమవారంతో ముగిసింది. ఈ టోర్న మెంట్‌లో 29 టీమ్‌లు పాల్గొన్నాయి. చివరి రోజు జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చమర్తి జగన్‌మోహన్‌రాజు హాజరై గెలుపొందిన టీమ్ భువనగిరి లెవెల్స్‌కు రూ.50 వేలు, బాలాజీ లెవెన్స్ రన్నర్‌కు రూ.30 వేల నగదుతోపాటు ట్రోఫీలు, జ్ఞాపికలను ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ చంద్ర, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ హరీష్‌కు జ్ఞాపికలు అందజేశారు. 10 రోజుల పాటు యువత ఉత్సాహంగా క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొని ప్రతిభ ను కనబ ర్చడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో తెలుగు యువత పట్టణ అధ్యక్షులు రాము యాదవ్, టీ ఎన్ ఎస్ ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పోలి శివ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి సుహేల్, నాగేంద్ర, వెంకటేష్ యాదవ్, శేషారెడ్డి, సూర్యనారాయణ రాజు, సురేష్ క్రికెట్ ఆర్గనైజర్లు రాఘవ, శివకుమార్, కిరణ్ కుమార్, బాబుల్‌రెడ్డి, యాసిన్ పాల్గొన్నారు.

ట్రోఫీ అందజేస్తున్న చమర్తి జగన్‌మోహన్‌రాజు

చెరువులో వ్యర్థాలు వేయకుండా చర్యలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కోమటివానిచెరువులో వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని వైస్ చైర్మన్ జింకా వెంకట చలపతి అన్నారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్‌పర్సన్ మనుజా అధ్యక్షతన నిర్వహించారు. మున్సిపాలిటీ 23వ వార్డులో ప్రోటోకాల్ నిబంధనలు ఏమాత్రం పాటించడం లేదని కౌన్సిలర్ గిరిజా సాయిశేఖర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 23వ వార్డులో మురుగునీటి సరఫరా కాలువలు అధ్వాన్నంగా మారాయని కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. మున్సిపాలిటీలో పనిఇచేసే స్వీపర్‌ల వేతనాలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని వైస్ చైర్మన్ జింకా తెలిపారు. అనంతరం కౌన్సిల్ అజెండా కౌన్సిలర్లు ఆమోదంతో సమావేశం ముగుసింది. ఈ సమావేశంలో కమిషనర్ ప్రమీల, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

వారంలోగా అసైన్‌మెంట్ భూముల గుర్తింపు : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

రాయచోటి డివిజన్‌లో వారంలోగా ప్రభుత్వ అసైన్‌మెంట్ భూములు గుర్తింపు పూర్తిచేయాలని కలెక్టర్ గిరీష తహశీల్దార్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రాయచోటి డివిజన్‌కు సంబంధించి అసైన్‌మెంట్ భూములు, రీ-సర్వే, ఎస్సీ, ఎస్టీ కాలనీలలో శ్మశాన వాటికలకు స్థలాల గుర్తింపు, క్లరికల్ కరెక్షన్స్ ఆఫ్ మాడ్యుల్స్ డిజిటల్ సిగ్నేచర్ స్టేటస్ తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయాతో కలిసి ఆర్‌డిఒ, తహశీల్దార్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. డివిజన్‌లోని రామాపురం, గాలివీడు మండలాలలో భూముల గుర్తింపు ప్రగతి బాగుందన్నారు. సంబేపల్లి, ఎల్ఆర్‌పల్లి మండలాలు భూముల గుర్తింపు, ఫైల్స్ రూపొందించే ప్రక్రియ ప్రగతిలో వెనకబడి ఉన్నారని, త్వరితగతిన గుర్తింపు ప్రక్రియను పూర్తి చేసి, ఫైల్స్ సచివాలయానికి సమర్పించాలని ఆయా తహశీల్దార్లను ఆదేశించారు. ఇప్పటి వరకు ఎంత భూమిని గుర్తించారు, ఇంకెంత గుర్తించాల్సి ఉంది, మొత్తం ఎన్ని ఫైల్స్ సిద్ధం చేయాలి, ఎన్ని చేశారు, ఇంకను చేయాల్సినవి ఎన్ని తదితర అంశాలలో కలెక్టర్ సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఆయా మండలాలలో భూముల గుర్తింపును స్వయంగా పర్యవేక్షణ చేయాలని ఆర్‌డిఒకు సూచించారు. ప్రభుత్వ భూమి ఒక్క సెంటు కూడా అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని తహశీల్దార్లకు ఉద్బోధించారు. వాగులు, వంకలు, పోరంబోకు స్థలాలను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి మండలంలో గ్రామాల వారీగా.. సర్వేనెంబర్ల వారీగా ప్రభుత్వ భూమిని గుర్తించి నివేదిక పంపాలన్నారు. ఈ విషయంలో అలసత్వం చూపితే సహించేది లేదన్నారు. రీసర్వే అంశంలో భాగంగా గ్రామాలలో మాడ్యుల్స్ అన్ని పక్కాగా పూర్తి చేయాలని చెప్పారు. గ్రామాల్లో ఒక మాడ్యూల్, రెండు మాడ్యూల్స్ పెండింగ్‌లో ఉన్న వాటి సర్వేను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత తహశీల్దార్లను, రీసర్వే అధికారులను ఆదేశించారు. ఇప్పటికే రీసర్వే పూర్తయిన గ్రామాలలో ఎదుర్కొన్న సమస్యలు ఇబ్బందులపై దృష్టి పెట్టి మరింత మెరుగ్గా రీ సర్వే పనిని త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. రీ సర్వేలో సాధారణంగా జాయింట్ ఖాతా, డిస్ప్యూట్స్, ఆక్రమణలు, పొజిషన్ మార్పులలో ఇబ్బందులు, సమస్యలు తలెత్తుతాయని వాటిని ప్రత్యేక దృష్టితో పరిశీలించి రైతులతో సంప్రదించి పరిష్కరించాలని సూచించారు. రీ సర్వే గ్రామాలలో ప్రజలకు సమాచారం తెలియడానికి ముందస్తుగా టామ్ టామ్ చేయాలని, రీ సర్వే బృందం ఒకటి, రెండు రోజులు ఆ గ్రామంలోనే ఉండాలన్నారు. తహశీల్దార్లు, ఆర్‌డిఒలు వారానికి ఒకరోజు రీసర్వే జరుగుతున్న గ్రామాన్ని తప్పకుండా సందర్శించాలన్నారు. రీ సర్వే గ్రామాలలో సమస్యలు పరిష్కరించుకొని త్వరితగతిన భూహక్కుపత్రాలు పంపిణీ చేయాలని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే గ్రామాలలో రైతులందరికీ నోటీసులు జారీ చేసి సర్వే పూర్తయిన తర్వాత తప్పకుండా రైతులతో సంతకాలు తీసుకోవాలన్నారు. జిల్లాలో స్మశాన వాటికలు లేని ఎస్సీ ఎస్టీ కాలనీలకు వెంటనే స్మశాన వాటికల ఏర్పాటుకు స్థలాన్ని గుర్తించాలన్నారు. జిల్లాలోని 288 గ్రామాలలో 181.59 ఎకరాలను గుర్తించడం లక్ష్యమన్నారు. కనీసం 50 సెంట్ల నుంచి ఒక ఎకరా లోపు స్థలాలను గుర్తించి ఆమోదం కొరకు జిల్లా సచివాలయానికి పంపాలని సూచించారు. ఈ ప్రక్రియను కొన్నిచోట్ల పూర్తి చేశారని, మిగిలిన మండలాలలో కూడా త్వరితగతిన స్థలాల గుర్తింపు పూర్తి చేసి ఆమోదం కొరకు పంపించాలన్నారు. ఆమోదించబడిన శ్మశాన వాటికల సర్వే నెంబర్లను ఆన్‌లైన్ చేసి మండలాల వారీగా అడంగల్ కాపీని జిల్లా కేంద్రానికి పంపించాలని చెప్పారు. అనంతరం క్లరికల్ కరెక్షన్స్ ఆఫ్ మాడ్యుల్స్-డిజిటల్ సిగ్నేచర్ ప్రగతిపై సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు. సమావేశంలో డిఆర్ఒ సత్యనారాయణ, రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి జయరాజ్, ఆయా మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

గాంధీ మార్గం అనుసరణీయం : కలెక్టర్

గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

జాతిపిత మహాత్మ గాంధీ చూపిన మార్గాన్ని మనమందరం అనుసరించాలని కలెక్టర్ గిరీష అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమీపం లోని మహాత్మ గాంధీ విగ్రహానికి కలెక్టర్ గిరీష, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిఆర్ఒ సత్యనారాయణ, కలెక్టరేట్ ఎఒ బాలకృష్ణలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ భారతదేశ స్వాతంత్ర్యానికి పోరాడిన గొప్ప వ్యక్తి గాంధీజీ అన్నారు. సత్యం, అహింస గాంధీజీ నమ్మే సిద్ధాంతలు అయితే, సహాయ నిరాకరణ, సత్యాగ్రహం ఆయన ఆయుధాలు అన్నారు. నూలు వడికి, మురికివాడలు శుభ్రంచేస్తూ, అన్నికులాలు, మతాలు ఒకటేనని చెప్పిన మహాను భావుడన్నారు. కార్యక్రమంలోతహశీల్దార్ రవిశంకర్ రెడ్డి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** జాతిపిత మహాత్మా గాంధీ చూపిన బాటలో నడవాలని ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక వైసిపి కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్య క్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ శాఖ డైరెక్టర్ గుల్జార్ భాష, ప్రభుత్వా సుపత్రి మాజీ చైర్మన్ వడ్డే రమణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **కలికిరి :** వైసిపి విద్యార్థి విభాగం నాయకుడు మలతోటి నరేష్ ఆధ్వర్యంలో శ్రీనివాస డిగ్రీకళాశాలలో మహాత్మాగాంధీ 75వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసే ఘనంగా నివాళులు అర్పించారు. ఘర్షణ పై కేసు నమోదు. **రాయచోటి :** గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని తీసుకు రావాలని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎస్.అల్లాబకాష్ అన్నారు. పార్టీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎపి సిసి డెలిగేట్ ఎస్ఎండి గౌస్ హజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్నకృష్ణ, ఎస్‌సిసెల్ అధ్యక్షుడు మంజునాథ, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఖాదర్‌ఖాన్ , యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు హబీబ్, పట్టణఅధ్యక్షుడు ఖాదర్‌వలీ, రవణమ్మ, మండలమహిళా అధ్యక్షు రాలు నాగలత, వెంకటేశ్వర్లు, నాగయ్య పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** జాతిపిత గాంధీజీ 75వ వర్ధంతిని పురస్కరించుకొని బెంగళూరు బస్టాండు నందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే షాజహాన్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర సంగ్రామంలో సత్యం,అహింస మార్గాలను ఎంచుకొని ఆంగ్లేయులపై పోరాటం కొనసాగించి విజయం సాధించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని ఎపిసిసి మెంబర్ షంషీర్, డిసిసి అధ్యక్షులు గిరీష్ కుమార్, పట్టణ అధ్యక్షులు రెడ్డిసాహెబ్, జిల్లాయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంతియాజ్ పాల్గొన్నారు.

కుష్టు రహిత సమాజానికి కృషి చేయాలి

ప్రజాశక్తి-వీరబల్లి

కుష్టు రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ డాక్టర్ వినయ్‌బాబు పేర్కొన్నారు. సోమవారం కుష్టువ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ కుష్టు వ్యాది సోకిన వారు క్రమంతప్పకుండా మందులు వాడటం, వైద్యుల సలహాలు సూచ నలు పాటించడంతో పాటు పౌష్టికాహారం తీసు కోవడం వల్ల పూర్తిగానయం చేసుకోవచ్చన్నారు. విఆర్‌డిఎస్ సురేంద్రారెడ్డి మాట్లాడుతూ కుష్టు అనేది శాపంకాదని అన్ని వ్యాధులలాగే ఇది కూడా సాదారణ జబ్బుగా గుర్తించి సకాలంలో చికిత్స చేయించుకునేల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రదానో పాధ్యాయురాలు గంగాదేవి, హాస్పిటల్ సిబ్బంది నాగయ్య, శిరీష, సుబ్బయ్య, సరోజ, గంగులమ్మ, సుశీల, దేవి, పద్మావతి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని ప్రాథమికఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మనోజ్‌చంద్ర ఆధ్వర్యంలో సామూహిక ఆరోగ్య అధికారి డాక్టర్ రాజా సిహెచ్ఒ పర్య వేక్షణలో జాతిపిత మహాత్మా గాంధీ స్పర్శ పై అవగాహన ప్రచార కార్య క్రమం స్థానిక శివపార్వతి ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వ హించారు. కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీ రియా అనే సూక్ష్మ క్రిమి ద్వారా ఈ వ్యాధి వ్యాపి స్తుందని స్పర్శ లేని మార్పులు ముఖము చెవులు మెడ వీపుమీద నొప్పిలేని బుడిపెలు కనురెప్పలు కనుబొమ్మలు రాలిపోవడం కాళ్లచేతులు తిమ్మిర్లు, వాపులు ఈవ్యాధి లక్షణాలు ఉంటుం దని అన్నారు. కార్యక్రమంలో స్థానిక పిహెచ్‌ఎన్ హారోహరమ్మ, సూపర్వైజర్ పి.మహేష్ , స్టాఫ్‌నర్సులు, ఫార్మసిస్ట్, ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎంలు హెల్త్‌అసిస్టెంట్లు, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు. **పీలేరు :** కుష్టు రహిత సమాజ నిర్మాణం మనందరి బాధ్యతని పీలేరు సర్పంచ్ డాక్టర్ షేక్ హాబీబ్‌బాష, తలుపుల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్‌చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. పంచాయతీకార్యాలం, బండ్లవంకలో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్ర మంలో కార్యాలయ అధికారి రెడ్డి ప్రసాద్, శానిట రీఇన్స్పెక్టర్ రవికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, ఎఎన్ఎంలు విజయ్ కుమారి, భార్గవి, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థుల ప్రదర్శనలు

న్యూ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని ఎస్‌బిఐ కాలనీలో న్యూ లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియంహైస్కూల్లో సోమవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు రూపొందించిన పలు నమూనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.రామకృష్ణారెడ్డి, కరస్పాండెంట్ మంజులలు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న మేథోసంపత్తిని వెలికి తీయడానికి ఇటువంటి సైన్స్ ఫెయిర్లు ఎంతో దోహ దపడతాయన్నారు. ఒకటవ తరగతి నుండి పదవతరగతి చదువు తున్న పలువురు విద్యార్థులు ఎంతోఉత్సాహంతో నమూనాలు రూపొందిం చారన్నారు. సుమారు 200 నమూనాలను విద్యార్థులు రూపొం దించారని, అందులో సోలార్ సిస్టమ్,హైడ్రాలిక్ సిటీ,స్పీడ్ బ్రేకర్స్ ద్వారా పవర్ జెనరేషన్, సైన్స్ హరర్ షో,మ్యాజిక్ షో,గాలి కాలుష్యం,ఓజోన్ లేయర్, గ్లోబల్ వామింగ్ తదితర నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచా యన్నారు. ప్రతిఏడాది తమ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నామని తద్వారా విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెడుతు న్నారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శేఖర్‌రెడ్డి, జమీలా, సబ్జాన్, విష్ణు, బయమ్మ, భవానీ, ఈశ్వరి, దుర్గ, రఘు, ఫాతిమా, సరోజ, శశికళ సత్యవతి, విజయలక్ష్మి, మునీశ్వరి, తేజోవతి, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించి, మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో ఆర్‌బికె చైర్మెన్ నీళ్లభాస్కర్, జడ్పిటిసి నిర్మల, ఉపసర్పంచ్ కేశవ రెడ్డి, ఎడిఎ వాణిశ్రీ, డిఆర్‌సి ఎడిఎ శ్రీకాంత్, ఎఒలు హేమలత, షణ్ముగం, మల్లిక, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణంలోని ఆదిత్య డిగ్రీకళాశాలలో ఫ్రెషర్స్‌డేను మంగ ళవారం నిర్వహించస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎల్.ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది కళాశాలలో ఫ్రెషర్స్‌డే నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. ఈ ఏడాది సైతం నూతన విద్యార్థులకు గొప్పగా స్వాగతం పలికేందుకు ఫ్రెషర్స్‌డేని నిర్వహి స్తున్నామని, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిడిఒ ఎం.శంకరయ్య, ఎంఇఒ రెడ్డిశేఖర్‌లు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించడం జరుగు తుందన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పట్టణప్రజలు ఈ కార్యక్రమానికి విచ్చేసి జయ ప్రదం చేయాలని కోరారు.

'108'లో మహిళ ప్రసవం

ప్రజాశక్తి-ములకలచెరువు

108 వాహనంలో అడ్డబిడ్డకు జన్మనిచ్చిన తులసి

108 వాహనంలో మహిళ ప్రసవించిన సంఘ టన మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని రామానాయుని కోటకు చెందిన రెడ్డి భార్య తులసి కాన్పు నొప్పులు రావడంతో హుటాహుటిన బంధు వులతో కలిసి ములకల చెరువు ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చారు. నొప్పులు ఎక్కువ రావడంతో 108 వాహ నంలో మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా వేపూరికోట సమీపంలోని తులసి అడబిడ్డకు జన్మనిచ్చింది. 108లో ప్రసవం కావడంతో తల్లిబిడ్డలు క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. తల్లిబిడ్డను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. 108 ఇఎంటి శివకకుమార్, పైలెట్ చిరంజీవిపలువురు అభినందించారు.

చిరుధాన్యాల సాగు విస్తృతం చేయండి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

రైతులందరూ చిరుధాన్యాల సాగును విస్తృతం చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారి లక్ష్మణ్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వాల్మీకిపురం-1 ఆర్‌బికెలో సర్పంచ్ గంగులమ్మ అధ్యక్షతన డివిజన్ స్థాయిలోని రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలు, వాటిఉత్పత్తుల గురించి వివరించారు. చిరుధాన్యాల సాగుకు పలు రకాల ప్రోత్సాహకాలు, విత్తన సరఫరా రాయితీల గురించి వివరించారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల

అర్జీలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను కలెక్టరు వి.విజయ్ రామ రాజు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సభాభవనంలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ 'స్పందన' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్వో గంగాధర్ గౌడ్, అడా విసి శ్రీలక్ష్మి హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల వినతులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువు లోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఎస్‌పి అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో బాధితులతో స్వయంగా, ముఖాముఖి మాట్లాడి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నారు. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

వెన్నపూస రవీంద్రారెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరచాలి

ప్రజాశక్తి - కడప

రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూసర ఇంద్రారెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ మద్దతు నివ్వాలని కోరుతూ సోమవారం వైసిపి నాయకులు ప్రతాపరెడ్డి, కార్యకర్త కొట్టం రాము ప్రచారం నిర్వహించారు. సోమవారం జడ్‌పి సమావేశ అనంతరం సమావేశానికి హాజరైన జడ్‌పి టిసిలను కలిసి పశ్చిమ రాయలసీమ వైసిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి అభ్యర్థిత్వాన్ని మద్దతు కోరారు. కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటరామిరెడ్డి, చంద్రశేఖర్ ,ప్రసాద్, మల్లేశ్వర పాల్గొన్నారు.

ఉరుసు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని డిప్యూటీ సిఎం కార్యాలయంలో హజరత్ ఖ్వాజా సయ్యద్ షా యూసుఫ్ అలీ బాద్ షా 175 వ ఉరుసు ఉత్సవాల పోస్టర్లను మహల్ దర్గా పీఠాధిపతి సయ్యద్ జకావుద్దీన్ హుసేని సాహెబ్ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి ఎస్.బి అంజద్ బాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహల్ దర్గా పీఠాధిపతి మాట్లాడుతూ ఫిబ్రవరి 11న గంధం ఉత్సవాలు, 12న ఉరుసు ఉత్సవాలు సందర్భంగా ముంబై వారిచే ఖవ్వాలి పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఉరుసు ఉత్సవాలకు డిప్యూటీ సీఎంను ఆహ్వానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఖాజీ సయ్యద్ సిరాజుద్దీన్ బుఖారి, సయ్యద్ జమీల్ బుఖారి, సయ్యద్ జహూరుల్లా హుస్సేనీ, సయ్యద్ అబ్రార్, సయ్యద్ ఇలియాస్ ఖాదిరి, సయ్యద్ సలావుద్దీన్, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

చంద్రన్న పాలన రావాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని 6వ డివిజన్ కోండాయపల్లి లో తెలుగు మహిళ నగర ఉపాధ్యక్షులు వరదా పార్వతి యాదవ్, నాగేశ్వరమ్మ, టిడిపి వార్డు ఇన్‌ఛార్జి వరదా కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్ బాబు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి యస్.గోవర్ధన్ రెడ్డి, బి.హరిప్రసాద్, నగర అధ్యక్షులు సానపురెడ్డి శివ కొండారెడ్డి, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వికాష్ హరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌సి,ఎస్‌టి, బిసిలకు కేటాయించిన రూ.7వేల కోట్లను నవ రత్నాలకు మళ్ళించడం క్షమించరాని ద్రోహం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి సానపు రెడ్డి రవిశంకర్ రెడ్డి, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, అదికార ప్రతినిది అమూరి బాలదాసు, రాష్ట్రనాయకులు జింకా శ్రీనివాసులు, వరప్రసాద్, మాసాపేట శివ, టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు పేనుబాల ప్రేమ్ కుమార్, కొండా సుబ్బయ్య, అనిల్ కుమార్, లింగాల శివశంకర్‌రెడ్డి, ఓబులేసు, వార్డు ఇన్చార్జులు మురికినాటి రామంజనేయులు,బండి జయశేఖర్, రాఘవేంద్ర, శ్రీనివాసులు, తెలుగు మహిళా నాయకురాలు మురికినాటి సునీతా,పెయ్యల ప్రణవతి, నగరనాయకులు నూర్‌బాషా పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న టిడిపి శ్రేణులు

వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగించొద్దు : టిడిపి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగించి రైతులతో వైసిపి ప్రభుత్వం చెలగాట మాడుతోందని మండల టిడిపి నాయకులు రాజంపేట పార్ల మెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌కె.వెంకటేష్, మండల టిడిపి అధ్యక్షులు వెంక టరమణ, టిడిపి సీనియర్ నాయకులు రెడ్డప్పరెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు చినబాబు ఆధ్వర్యంలో నిమ్మనపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నిరసన కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుడు , కాంగ్రెస్ ప్రభుత్వంలో వైఎస్.రాజ శేఖరరెడ్డి రైతులకు వ్యవ సాయం సాగు కోసం ఉచితంగా కరెంటు ఇస్తూ రైతు లను ఆదుకుంటూ వచ్చారని అన్నారు. అందుకు భిన్నంగా ప్రస్తుతం రాష్ట్రంలో సిఎం జగన్ రైతులపై భరించలేని భారాలను మోపుతూ పైశాచిక ఆనందాన్ని పొందు తున్నారని అన్నారు. వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగిస్తే టిడిపి ఆధ్వ ర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలను చేపడతామని హెచ్చ రించారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు రెడ్డప్ప రెడ్డి, ఆర్జే వెంకటేష్, కోట రమణ, చిన్నబాబు, మునిరత్నం, విజయ్, శంకర, మల్లప్ప పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దార్ ధనుంజయులు

రాజ్యాంగం ప్రతి పౌరునికీ హక్కులు కల్పించింది

ప్రజాశక్తి-బి.కొత్తకోట

భారతరాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులు కల్పించిందని బి.కొత్త కోట మండల స్థాయిఅధికారులు పేర్కొన్నారు. మండలంలోని బడికాయలపల్లి పంచాయతీ ఎస్‌సి, ఎస్‌టి కాలనీ సమీపంలోని సచివాలయ ప్రాంగణంలో సివిల్‌రైట్స్‌డేని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దారు ధనుంజయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించిన నిబంధల మేరకు అంటరానితనం అమానుషమని, ఏ ప్రాంతంలో గాని అంటరానితనం అనే సాంఘిక దురాచారం ఉండదన్నారు. ఎక్కడైనా అంటరానితనం ఉన్న వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అత్యాచార నిరోధక చట్టం ప్రకారం ఎక్కడ కూడా బడుగు,బలహీన వర్గాలపట్ల అత్యాచారం, నిర్బంధ, బలవంతపు వెట్టిచాకిరి తదితర చర్యలకు పాల్పడితే చట్టపరమైన శిక్షార్హులన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు శ్మశాన వాటికలు ఏర్పాటుకు ప్రభుత్వస్థలాలు కేటాయిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడిఒ, పశువైద్యాధికారి, ఎంఇఒ, వ్యవసాయ శాఖ అధికారి పాల్గొన్నారు.

రెండవ వైస్ ఎంపిపి ఎన్నికపై అవగాహన

ప్రజాశక్తి-కలికిరి

రెండవ వైస్ఎంపిపి ఎన్నికపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ నాయుడు ఆధ్వర్యంలో ఎంపిడిఒ గంగయ్య సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిటిసి సభ్యులకు, 2వ వైస్ఎంపిపి ఎన్నికపై నియమ నిబంధనల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ వయసు, ఎంపిపి పదవికి గత రెండు విడతలుగా జరిగిన ఎన్నికల్లో కోరం లేకపోవడంతో వాయిదా పడ్డాయని, మూడోసారి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కోరంతో నిమిత్తం లేకుండా ఎంపిపిని ఎన్నుకునే వెసులుబాటు కల్పించారని తెలిపారు. వైస్ రెండోఎంపిపి పదవికి పోటీ చేసే వ్యక్తిని ఒక సభ్యుడు ప్రతిపాదించి, రెండవ సభ్యుడు బలపర చాలని, ఒక చెయ్యి ఎత్తే విధం ద్వారా ఎన్నిక నిర్వహిస్తామని తెలిపారు. ఈ పదవికి రిజర్వేషన్‌తో నిమిత్తం లేకుండా ఎవరైనా పోటీ చేయవచ్చునని చెప్పారు. 3న శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహించబడతాదని, ఎంపిటిసి సభ్యులు పార్టీలకతీతంగా అందరూ పాల్గొని ఎన్నిక విధానాన్ని విజయ వంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపిపి నూర్జహాన్, జడ్పిటిసి పద్మజాలోకవర్ధన్, యుఒఆర్‌డి అబ్దుల్ కలాం ఆజాద్, ఎంపిటిసి సభ్యులు శ్రీకాంత్, ఏనాముల్లా పాల్గొన్నారు.

గిరిజనులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-ఓబులవారిపల్లి

అనాదిగా వెనుకబడిన గిరిజనులకు సంక్షేమ పథకాలు అందే దుకు అవసరమైన ఆధార్ కార్డులను అందించేలా అధికారులు చొరవ చూపా లని జిల్లా వ్యవసాయసంఘం అధ్యక్షులు జయరామ య్య డిమాండ్ చేశారు. సోమవారం ఆయన తహశీల్దార్ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లడుతూ మండల పరిధిలోనిబాలిరెడ్డిపల్లి పంచా యతీలో బాలాజీనగర్ ,శివాజీనగర్ గిరిజన కాలనీలలో గిరిజనులకు ఇప్పటికి ఆధార్ కార్డులు లేవన్నారు .రేషన్ కార్డులు పొందలే కున్నారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత కలిగి నష్టపోతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కె.వెంకటరమణ, గ్రామస్తులు పాల్గొనారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని వంగిమళ్ళ గ్రామము నల్లపర్వతరెడ్డిగారిపల్లికి చెందిన ఆంజనేయులురెడ్డి ఈనెల28న అనారోగ్యంతో మరణించారు. సోమ వారం మృతునిభార్య లతకు మంగిమళ్ళ సర్పంచ్ ఎర్రంరెడ్డి సరస్వతమ్మ, పంచాయతీ సెక్రటరీ గౌస్‌పీర్, సచివాలయ సిబ్బంది వైఎస్ఆర్ బీమానగదు రూ.10వేలు అందజేశారు. మృతుని భార్య లత మాట్లాడుతూ భర్తను కోల్పో యిన తమ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్‌రెడ్డికి , సర్పంచ్ సరస్వతమ్మకు కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలతో నీటి సౌకర్యం

ప్రజాశక్తి-ములకలచెరువు

పిటిఎం మండలంలోని అంకిరెడ్డిపల్లెలో ఉన్న జగనన్న కాలనీలో సోమవారం అధికారులునీటి సౌకర్యం కల్పించారు. ఈనెలలో కలెక్టర్ పిటిఎం సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గృహ నిర్మాణాలపై ఆరాతీయగా నీటిసమస్యతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదనే విషయం ఆయన దృష్టికిరావడంతో పైపులైను ద్వారా నీటిసౌకర్యం కల్పించాలని గ్రామీణ నీటిపారుదల శాఖ అధికా రిని ఆదేశించారు. ఎంపిపి మహమూద్ పైపులైన్ పనులు చేయించారు. సోమ వారం కొళాయిలను ఏర్పాటు చేసి గృహనిర్మాణాలకు నీటిని అందించారు. కార్య క్రమంలో ఎంపిడిఒ గిరిధర్‌రెడ్డి, సర్పంచ్ తమకశంకర, చంద్ర పాల్గొన్నారు.

న్యాయం చేయాలని ఎండియు ఆపరేటర్ల వినతి

ప్రజాశక్తి కలికిరి : మండలంలోని ఎండియు 11మంది ఆపరేటర్లు రెవెన్యూ కార్యాల యంలో తహశీల్దార్ భాగ్యలతకు వినతిపత్రం సమర్పించారు. జరిగింది. వీరు డీలర్ వద్ద నుంచి బియ్యం తీసుకుని ప్రజలకు ఇస్తున్నామని, కానీ ప్రభుత్వం వారు మా అందరికీ జీతాలు బ్యాంకు నందు వేయగా మా జీతాలు మొత్తం ఇన్సూరెన్స్ కింద జమ చేసుకుంటున్నారని, మా వద్ద పనిచేస్తున్న కూలీకి అప్పులు చేసి డబ్బులు ఇస్తున్నామని వాపోయారు. తాము కూలి పనులు చేసి జీవనం సాగించే వారని ఇలా అప్పుల భారం మోయలేమని మొర పెట్టుకున్నారు. ఈ విషయమై అధికారులతో చర్చించి న్యాయం చేయ వలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 11 మంది ఎండియు ఆపరేటర్లు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంఘ నాయకులు

బిసి 'బి' కులధ్రువీకరణ మంజూరుకు వినతి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

స్థానిక తంబళ్లపల్లి మండలంలోని మొరుసు కాపులకు బిసి-బి కులధ్రువీకరణ పత్రాన్ని అందజేయాలని మొరుసుకాపు(ఒక్కలిగర) సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కళావతిని కలసి వినతిపత్రం సమ ర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన 33జిఒ ప్రకారం మండలంలో నివసించే మొరుసుకాపు కుటుంబాలకి బిసి-బి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని కోరారు. జిఒ అమలులోకి వచ్చి నాలుగు సంవత్సరాల అవుతున్నా కూడా ఇంతవరకు బిసి-బి కులధ్రు వీకరణ పత్రాలు ఇవ్వకపోవడంతో మండలంలో ఉండే ప్రతి మొరుసుకాపు కుటుంబంలో విద్యాపరంగా, ప్రభుత్వపథకాలు పరంగా ఎన్నో కోల్పోయా మని అన్నారు. తహశీల్దార్ స్పందిస్తూ జిఒ33 ప్రకారం మీకు అర్హత ఉంది కాబట్టి ఉన్న తాధికారుల దృష్టికి తీసుకపోతామని అన్నారు. పై అధికారులు అనుమతిచ్చిన వెంటనే మండలంలో మీ మొరుసుకాపులకు సంఘం తరుపున సంఘం తరుపున కులధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కిరి ఆంజనేయరెడ్డి, మొరుంపల్లి రమేష్‌రెడ్డి, దేవరాసి నరేంద్రరెడ్డి, గోపిదిన్నె సర్పంచ్ సుధాకర్ రెడ్డి, ఆర్‌బికె చైర్మన్ మల్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వెంకటరమణరెడ్డి, తరుగు శివారెడ్డి, కను గొండ రాయస్వామి దేవస్థానం మాజీచైర్మన్ దాసరిపల్లి నారాయణ రెడ్డి, వడి గల ప్రతాప్ రెడ్డి, హను మంత్‌రెడ్డి, ఎంపిటిసి వెంకట రెడ్డి, శేఖర్‌రెడ్డి, బాల కృష్ణరెడ్డి, చిన్నరెడ్డి, జనా ర్దన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అప్పిరెడ్డి, రామ లింగారెడ్డి, వాసుదేవ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సాంబశివారెడ్డి, మాధవరెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

తంబళ్లపల్లి : మండలంలోని కోసవారిపల్లెలోని ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయంలో టిటిడి ఆధ్వర్యంలో పదిరోజులుగా వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం అర్చకులు కృష్ణ ప్రసాద్‌బట్టర్, రాఘవేంద్రస్వామి, రమేష్‌బాబుల ఆధ్వర్యంలో స్వామి వారికి సాంప్రదాయ బద్ధంగా శ్రీనివాసునికి వసంతోత్సవాలు, చక్రస్నానం స్వామివారికి కనువిందుగా నిర్వహించారు. రాత్రికి ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో హరికథ సంగీతంతో పాటు భక్తులు రక రకాల సంస్కృతిక కార్యక్రమాలలు ప్రదర్శించి భక్తులను అల్లరింప చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపిటిసి సభ్యురాలు శ్యామలమ్మ, ఆలయఅధికారులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి శివ భాస్కర్ రెడ్డి

హత్య కేసును ఛేదించిన పోలీసులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఈనెల 24న మండల పరిధిలోని వెంకట రాజంపేట దగ్గర గల పెట్రోల్ బంకు వద్ద హత్యకు గురికాబడిన కళావతి హత్య కేసు మిస్టరీని రూరల్ పోలీసులు ఛేదించారు. సోమవారం రూరల్ పోలీస్ స్టేషన్లో డిఎస్‌పి శివ భాస్కర్‌రెడ్డి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా శివభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ హత్యకు గురైన మహిళ సాకేకళావతి అనంతపురం జిల్లా, కదిరి మండలం, బత్రేపల్లి గ్రామవాసి అని తెలిపారు. ఇటీవల కడప నగ రంలో జీవిస్తూ రాజంపేటలో పడుపువృత్తి ద్వారా జీవనోపాధి సాగిం చేదని తెలిపారు. ఈ క్రమంలోనే ఈనెల 24న తెల్లవారు జాముున జాతీయరహదారిలో వెంకటరాజంపేట సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద కర్ణాటక రాష్ట్రానికి చెందిన మంజునాథ గురువిస్ అనే లారీ డ్రైవర్‌తో ఒప్పందం కుదుర్చుకొని, లారీ డ్రైవర్ చెల్లించిన రూ.500లలో తిరిగి రూ.200 ఇవ్వకపోవడంతో చెంపపై చేయి చేసు కోవడంతో ఆవేశంతో ఆమహిళ గొంతు నులిమి హత్య చేసినట్లు లారీ డ్రైవర్ మంజునాథగురువిస్ ఒప్పుకున్నట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు శ్రీని వాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని తెలిపారు. ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు సాంకేతిక పరిజ్ఞానంతో ముద్దాయి లోకేషన్ గుర్తించి అతి తక్కువ సమయంలోనే కేసును ఛేదించడం జరిగిందని తెలిపారు. కెఎ53సి 7682 అనే నెంబరుగల లోడులారీని, లోడుకు సంబందించిన బిల్లులు, ముద్దాయి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలియ జేశారు. కేసుఛేదనలో చొరవచూపిన రూరల్ సిఐ పుల్లయ్య, ఎస్‌ఐ భక్త వత్సలం, హెడ్ కానిస్టేబుల్ నందకుమార్, కానిస్టేబుల్ అంజిరెడ్డి, చంద్రమోహన్ లను డిఎస్‌పి శివ భాస్కర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి రివార్డును అందజేశారు.

ఘర్షణ : కేసు నమోదు

ప్రజాశక్తి-కలకడ

ఘర్షణపడి వ్యక్తిని గాయపరచడంపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తిప్పేస్వామి తెలిపారు. మండల కేంద్రమైన కలకడ కాలువ గడ్డ వేదిక చెందిన అబ్దుల్ జబ్బర్ కుమారుడు మహమ్మద్‌ను, అదే వీధికి చెందిన సయ్యద్ సాహెబ్ కుమారుడు హసన్‌బాషా మహమ్మద్‌ను కింద పడవేసి బండరాయితో కొట్టి రక్తగాయం చేశాడని మహమ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హసన్ బాషా పై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

నిందితుడిని అరెస్ట్ చూపిస్తున్న పోలీసులు

చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న దొంగ అరెస్టు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

చైన్ స్నాచింగ్ పాల్పడుతున్న దొంగను అరెస్టు చేసినట్లు రూరల్ సిఐ శివాంజనేయులు తెలిపారు. సోమవారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ నిమ్మనపల్లి మండ లం కొండయ్య గారిపల్లి పంచాయతీ కొమ్మిరెడ్డిగారిపల్లెలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంలో వస్తూ పోలీసుల ను చూసి పరా రయ్యే క్రమంలో అనుమానంతో పోలీసులు వెంబడించి నిందితుల్ని పట్టుకు న్నారని తెలిపారు. నిమ్మనపల్లి పోలీసులు అదుపులో తీసుకున్న నిందితుడు గుంతకల్ పట్టణానికి చెందిన ఎస్.ముస్లింగా గుర్తించినట్లు తెలిపారు. నింది తుడు నుంచి 82గ్రాములు బంగారు నగలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితుడు పై రామసముద్రం, మదనపల్లి వన్‌టౌన్, టూటౌన్, తాలూకా, కదిరి, గుంతకల్లు, నంద్యాల, అనంతపురంలలో 22 కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. నేరగాడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. సమావేశంలో నిమ్మనపల్లి ఎస్‌ఐ ఫాతిమా, సిబ్బంది పాల్గొన్నారు.